




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం, ఏప్రిల్ 28, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-



# కాంగ్రెస్ అన్నిట్లోనూ ఫెయిల్: కేసీఆర్

## బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ ఫైర్

- మంచిగున్న తెలంగాణను ఆగం చేశారు.. మమ్మల్ని మించిన సిపాయిలు లేరన్నారు..
- 420 హామీలిచ్చి ఏమీ చేయకుండా ప్రజలను దగా చేశారు
- ఆనాడైనా, ఈనాడైనా తెలంగాణకు నంబర్ వన్ విలన్ కాంగ్రెస్సే
- రాష్ట్ర ప్రభుత్వాన్ని మేం పడగొట్టం.. ప్రజలే వీపులు సాపు చేస్తారు
- ప్రజలంతా ఓ నిర్ణయానికొచ్చారు.. ఓట్లెప్పుడొస్తాయా అని చూస్తున్నారు
- కాంగ్రెస్‌ను గద్దె దించేందుకు తాను బయటకు వస్తానని ప్రకటన
- తెలంగాణ చెలరేగింది..మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టీకరణ



**మంచిగున్న తెలంగాణను ఆగం పట్టించి ఓట్లు వేయించుకుని ప్రజలను మోసం, దగా చేశారు. ఇవాళ అప్పు పుడత లేదని మాట్లాడుతుండ్రు. నా మనసు కాలుతోంది. బాధ పడుతోంది.దుఃఖం వస్తోంది. కాంగ్రెస్ సర్కార్ వచ్చి ఏడాదిన్నరయ్యింది.. ఏ మాయ రోగం వచ్చె.. ఏం బీమారి వచ్చె.. ఏమేం చెప్పిరి.. ఎన్నెన్ని చెప్పిరి.. గోల్‌మాల్ దింపుట్ల,అబద్ధాలు చెప్పుట్ల కాంగ్రెస్‌ను మించినోళ్లు లేరు. అప్పుడు చెరువుల పూడిక తీసిన బుల్డోజర్లు, ఇప్పుడు ఇళ్లు కూలగొడుతున్నయి. మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. ప్రజలు కూడా సిద్ధంగా ఉన్నరు. ఓట్లెప్పుడు వస్తయా అని చూస్తున్నరు.**

అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్న తెలంగాణను దేశంలోనే నంబర్ వన్‌గా చేసుకుంటే, ఏడాదిన్నర కాలంలోనే కాంగ్రెస్ పార్టీ నాశనం చేసిందని, అన్నిట్లోనూ ఫెయిల్ అయ్యిందని భారత్ రాష్ట్ర సమితి అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ధ్వజమెత్తారు. మా అంత సిపాయిలు లేరు..కేసీఆర్‌కు మించి ఇస్తాం.. ఆరు చందమామలు తెచ్చి ఇస్తాం.. ఏడు సూర్యుళ్లు పెడతాం అని నమ్మబలికి ఓట్లు వేయించుకుని ప్రజలను దగా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 420 హామీలిచ్చి ఏమీ చేయలేదని, మంచిగున్న తెలంగాణను ఆగం పట్టించారని విమర్శించారు. రైతుబంధు లాంటి పథకాలు కావాలని తననెవరూ అడగలేదని, మన ప్రజలను మనమే బాగు చేసుకోవాలని ఆ పథకాలను అమలు చేశామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తాము పడగొట్టబోమని, ప్రజలే వీపులు సాపు చేస్తారని వ్యాఖ్యానించారు. ఆనాడైనా, ఈనాడైనా తెలంగాణకు కాంగ్రెస్సే నంబర్ వన్ విలన్ అని అన్నారు. కాంగ్రెస్‌ను గద్దె దించేందుకు ఇక తాను బయటకు వస్తానని ప్రకటించారు. మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని చెప్పారు. బీఆర్ఎస్ (టీఆర్ఎస్) ఆవిర్భవించి 25 ఏళ్లు అవుతున్న సందర్భంగా ఆదివారం వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించిన రజతోత్సవ సభలో ఆయన ప్రసంగించారు. హామీలు ఇచ్చుడు కాదు.. పెద్ద పెద్ద బుక్కులు ఊరూరా పంచిండ్రు. సిగ్గు లేకుండా బాండ్ పేపర్లు రాసిచ్చిండ్రు. అడ్డగోలుగా

(మిగతా 2వ పేజీలో)



# రక్తం మరుగుతోంది

- పహల్గాం కుట్రదారులకు కఠిన శిక్ష తప్పదు
- బాధితులకున్యాయం జరుగుతుంది
- కశ్మీర్‌లో అభివృద్ధిని చూసిశత్రువుల కుట్రలు
- 'మన్ కీబాత్'లో ప్రధాని నరేంద్ర మోడీ

న్యూఢిల్లీ : పహల్‌గామ్ ఉగ్ర దాడి బాధితులకు క చ్చితంగా న్యాయం జరుగుతుందని ప్రధాని నరేం ద్ర మోడీ ఆదివారం ఉద్ఘాటించారు. పహల్‌గామ్‌లో అమాయక పర్యాటకులపై జరిగిన ఉగ్ర దాడిని ప్రధాని తీవ్రంగా ఖండించారు. 26 మంది పౌరుల వధ వెనుక ఉన్న ఉగ్రవాదులు, కుట్రదారులకు అత్యంత కఠిన శిక్ష తప్పదని ప్రధాని స్పష్టం చేశారు. ప్రధాని మోడీ తన నెలవారీ కార్యక్రమం 'మన్ కీ బాత్' 121వ ఎపిసోడ్‌లో మాట్లాడుతూ, ఉగ్రదాడి చిత్రాలను చూస్తుంటే ప్రతి భారతీయుని రక్తం మరిగిపోతోందని చెప్పారు. దేశ సమైక్యత, 140 కోట్ల జనాభా సంఘీభావం ఉగ్రవాదంపై ఈ పోరులో అతి పెద్ద బలం అని మోడీ చెప్పారు. 'ఉగ్రవాదంపై మన నిర్ణయాత్మక పోరుకు ఆధారం ఈ సమైక్యతే. ఈ సవాల్‌ను ఎదుర్కొనడానికి మన సంకల్పాన్ని మరింత బలోపేతం చేసుకోవాలి. ఒక దేశంగా మన బలమైన సంకల్ప శక్తిని ప్రదర్శించాలి. ఈ ఉగ్ర దాడి తరువాత యావత్ దేశం ఒకే గొంతుకతో మాట్లాడుతున్న విషయాన్ని

(మిగతా 2వ పేజీలో)

# సీఎం రేవంత్‌తో శాంతి చర్చల కమిటీ నేతల సమావేశం





# తెలంగాణ కొత్త సీఎస్‌గా రామకృష్ణారావు


## వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

### విలేకరులుగా పనిచేయాలనుకుంటున్న వారికి ఇదే మా ఆహ్వానం

హైదరాబాద్ కేంద్రంగా వెలువడుతున్న వార్తా మిర్రర్ తెలుగు డిజిటల్ దినపత్రికలో జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాలవారిగా పనిచేయాలని ఆసక్తి ఉన్న విలేకరులకు ఇదే మా ఆహ్వానం

**గణేష్ సాగర్**
నెట్ వర్క్ ఇంచార్జ్
Cell : 919908710655

# ఆపదలో ఉన్న పేద వారికి కొండంత అండ ముఖ్యమంత్రి సహాయ నిధి..వి. జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయాన్ని గణనీయంగా పెంచింది.భాదితులకు అండగా,ఆపదలో ఉన్న వారిని ఆదుకోనేందుకే సీఎం సహాయ నిధి ఎంతగానో దోహదపడుతోందని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రజలు అనారోగ్యం కారణంగా చికిత్స పొందిన అనంతరం శేరిలింగపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కార్యాలయాన్ని సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించి నియోజకవర్గంలోని 12 మందికి రూ 5,95,000/- మంజూరైన చెక్కులను బాదితులకు నియోజకవర్గ నాయకులతో కలిసి అందజేశారు శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రివర్యులు ఏ.రేవంత్ రెడ్డి ప్రతి ఇంటికి సంక్షేమమే లక్ష్యంగా ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు మేలు జరిగేలా కృషి చేస్తున్నారని అన్నారు.ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచేందుకు సీఎం సహాయనిధి ఉన్నదని,అర్హులైన ప్రతి ఒక్కరు ఈ సీఎం ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుంది,ముఖ్యంగా సంక్షోభ సమయాల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రాణాలను కాపాడడంలో సి.ఎం. ఆర్. ఎఫ్ కీలక పాత్ర పోషించిందని" అని ఆయన అన్నారు. కుటుంబ పెద్ద అనారోగ్యానికి గురైనప్పుడు మొత్తం కుటుంబం ఆర్థికంగా నష్టపోతుందని ఆయన అన్నారు. సహాయ నిధి సకాలంలో మద్దతు అందించడం ద్వారా కుటుం బాలు అప్పుల ఊబిలో కూరుకుపోకుండా వారిని కాపాడుతుందని,కరుణతో కూడిన సహాయానికి ముఖ్యమంత్రి కి,ఇన్‌ఛార్జ్ మంత్రివర్యులు దుద్దిల శ్రీధర్ బాబు కి మరియు ప్రభుత్వానికి లబ్ధిదారుల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి,కూన సత్యం గౌడ్,ఉరిటి వెంకట్ రావు,వీరేందర్ గౌడ్,మన్నేపల్లి సాంబశివ రావు,శేఖర్ ముదిరాజ్,కనకమామిడి నరేంద్ర గౌడ్,తిరుపతి,డివిజన్ అధ్యక్షులు బాష్పాక యాదగిరి,మహమ్మద్ జహంగీర్,అలీ,మహిళా కమిటీ నాయకులు బ్లాక్ ప్రెసిడెంట్ శ్రీదేవి,మండల్ అధ్యక్షురాలు సునీత రెడ్డి,ఉపాధ్యక్షులు మల్లెల జయ, పార్వతి, అనిత, లక్ష్మి, సులోచన, శాంత, తన్వీర్ బేగం,నాయకులు హనుమంతు, రాజీ రెడ్డి,వెంకన్న,పరశురాం, మల్లేష్, యాకయ్య, రాంబాబు,సర్దార్, మారయ్య, రాజు, శ్రీను, ఎల్లమ్మ, లక్ష్మణ, హనుమయ్య,గిరి,హరినాథ్ గౌడ్,హనీఫ్,శ్యామ్, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ దోర్నాల రవి కుమార్,సుధాకర్ తదితరలు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ సభకు తరలి వెళ్లిన తార్నాక డివిజన్ బీఆర్ఎస్ నేతలు







సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 27.... తార్నాక డివిజన్ నుండి ఎమ్మెల్యే పద్మారావు ఆదేశాల మేరకు మాజీ కార్పొరేటర్ ఆలకుంట సరస్వతిహరి ఆధ్వర్యంలో దాదాపుగా 14 బస్సుల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు వరంగల్ ఎలుక తుర్తి లో జరిగే భారీ బహిరంగ సభకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో తార్నాక డివిజన్ ముఖ్య కార్యకర్తలు మహిళా నాయకురాలు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలన మాజీ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభలో వివరిస్తారని అందరు కూడా ఆసక్తిగా ఎల్కతుర్తి సభకు బారీగా బీఆర్ఎస్ కార్యకర్తలు బయలుదేరుతున్నామని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# పహల్గాం యాత్రికులపై ఉగ్రవాద దాడి అమానుషం

## ఈసీఐఎల్ వాకర్స్ క్లబ్-చర్లపల్లి కాలనీల సమాఖ్య




కాప్రా,వార్త మిర్రర్,ఏప్రిల్ 27: జమ్ము కాశ్మీర్ పహల్గాం పర్యాటకులపై ఉగ్రవాదముష్కర్ల దాడి రాక్షస చర్య అని ఈసీఐఎల్ వాకర్స్ క్లబ్,చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు.పహేల్గంలో యాత్రికులపై పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల రాక్షస చర్యను నిరసిస్తూ మృతులకు నివాళి అర్పిస్తూ ఆదివారం ఉదయం ఈసీఐఎల్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో సుమారు 150 మంది సభ్యులు ఈసీఐఎల్ గ్రౌండ్ నుంచి కుషాయిగూడ పోలీస్ స్టేషన్ మీదుగా ఈసీఐఎల్ బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తాకు చేరుకొని మృతులకు నివాళులు అర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆ తర్వాత కాప్రా సర్కిల్ కార్యాలయంకు చేరుకొని ఉగ్రవాదంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కు పాదం మోపాలంటూ జాతిపిత మహాత్మా గాంధీకి వినతిపత్రం సమర్పించారు.సమతా ర్యాలీ సాగిన దారి పొడవున పెద్దలు మహిళలు ముఖ్యంగా చిన్నారులు ఒక చేత్తో జాతీయ జెండా మరో చేత్తో ప్లకార్డులను చేత పట్టుకొని ర్యాలీలో పాల్గొన్నారు.భారత్ జెండాను,కరో కరో సంఘర్ష్ కరో హమ్ తుమారా సాథ్,ఉగ్రవాదం నశించాలి,భారత్ మాతాకీ జై అంటూ దిక్కులు పిక్కటిల్లెల నినదించారు.ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి, ఈసీఐఎల్ వాకర్స్ క్లబ్ సభ్యులు కాంటేకర్ రవీందర్, పోతగాని రాజు గౌడ్,గణేష్ ముదిరాజ్,కనుకుల రజనీకాంత్ రెడ్డి,మల్లేష్ గౌడ్,మండల విజయ్ గౌడ్,అంజి, వెంకట్, గిరిగౌడ్,మోహన్ రెడ్డి,క్రాంతి రణదేవ్ ,రవి,గణేష్ రెడ్డి, నరేందర్,శంకర్ గౌడ్,కిరణ్, రాము, వెంకటేష్, వెంకట్ రెడ్డి, సంతోష్, కృష్ణారెడ్డి, చిన్నారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఓరుగల్లు రజతోత్సవ సభకు తరలిన తాజ్ పూర్ గులాబీ సైన్యం.!





## పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించిన - డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : బీఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకొని రజతోత్సవాలు జరుపుకుంటున్న తరుణంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తాజ్ పూర్ లో ఆ పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వరంగల్ సభను విజయవంతం చేసేందుకు తరలి వెళ్ళారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, యువజన విభాగం నాయకులు,ఇంకా పెద్ద సంఖ్యలో యువకులు మహిళలు తరలివెళ్లారు.ఈ సందర్భంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ మేము ఎప్పుడూ బీఆర్ఎస్ పార్టీ కోసం కేసీఆర్, కేటీఆర్, పైళ్ల శేఖర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం గులాబీ సైనికులుగా తెలంగాణ సేవకులుగా బీఆర్ఎస్ జెండా ను మోస్తూ నే ఉంటామని అన్నారు. అనంతరం జై తెలంగాణ జై జై కేసిఆర్, జై పైళ్ళ శేఖర్ రెడ్డి అంటూ నినాదాలు చేస్తూ బస్సుల్లో ఓరుగల్లు సభకు తరలి వెళ్లారు.



## వరంగల్ రజతోత్సవ బహిరంగ సభకు తరలి వెళ్లిన మెట్టుగూడ డివిజన్ బీఆర్ఎస్ శ్రేణులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 27... బీఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకొని రజతోత్సవాలు జరుపుకుంటున్న తరుణంలో సికింద్రాబాద్ నియోజకవర్గం మెట్టుగూడ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ జెండాను మాజీ మంత్రి సికింద్రాబాద్ ఎమ్మెల్యే టి. పద్మారావు గౌడ్ ఆధ్వర్యంలో సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మెట్టుగూడలో ఆ పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వరంగల్ సభను విజయవంతం చేసేందుకు తరలి వెళ్ళారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాసూరి సునిత, డివిజన్ అధ్యక్షులు ఏ.ఆర్ క్రిష్ణ, నగర సీనియర్ నాయకులు గండవేణి రాజేశ్ గౌడ్ పెద్దన్న, ఏ.ప్రకాశ్, శ్రీకాంత్, సరోజ, ఫోచమ్మ, యాదమ్మ, లడ్డుమామ, కలశికంక్రిష్ణ, వేణు , ఇంకా పెద్ద సంఖ్యలో యువకులు మహిళలు తరలివెళ్లారు.ఈ సందర్భంగా పెద్దన్న రాజేశ్ గౌడ్ మాట్లాడుతూ మేము ఎప్పుడూ బీఆర్ఎస్ పార్టీ కోసం కేసీఆర్, కేటీఆర్ పద్మారావు గౌడ్, తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం గులాబీ సైనికులుగా తెలంగాణ సేవకులుగా బీఆర్ఎస్ జెండా ను మోస్తూ నే ఉంటామని అన్నారు. అనంతరం జై తెలంగాణ జై జై కేసిఆర్ అంటూ నినాదాలు చేస్తూ బస్సుల్లో తరలి వెళ్లారు.




## కాశ్మీర్లో దాడిని ఖండిస్తూ కాప్రాలో నిరసన ర్యాలీ

కాప్రా,వార్త మిర్రర్,ఏప్రిల్ 27: కాశ్మీర్లోని పహేల్గావ్ లోయలో ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి సంతాపం తెలుపుతూ,తీవ్రవాదుల దాడిని నిరసిస్తూ ర్యాలీ నిర్వహించారు.సాయిలీలా ఎన్ క్లేవ్, గ్రీన్ పార్క్ ఎన్ క్లేవ్,శాంతి విహార్, సాధనా విహార్ కాలనీ వాసులు సంయుక్తంగా పీహెల్గావ్ మారణకాండలో చనిపోయిన వారికి సంతాపం ప్రకటిస్తూ ఉగ్రవాదాన్ని తుదముట్టించాలని శాంతి ప్రదర్శన నిర్వహించారు.పాకిస్తాన్ చేస్తున్న ఉగ్రవాద కార్యకలాపములు దీటుగా ఎదుర్కోవాలని,అమాయక ప్రజల ప్రాణములను బలి కొంటున్న పాకిస్తాన్ కు శాశ్వతమైన బుద్ధి చెప్పాలని,అందుకు ప్రతి భారతీయుడు నిబద్ధతో ముందుకురావాలని పిలుపునిచ్చారు.కాశ్మీరులో పర్యాటక రంగం అభివృద్ధి వల్ల అక్కడ ఉన్న ఎంతోమంది ప్రజలకు జీవనోపాధి చేకూరుతుంది.కాశ్మీరులో ఉగ్రవాద చర్యలను ప్రోత్సహించి శాంతి భద్రతలకు విఘాతం కలిగించటం ద్వారా భారత దేశం లో అశాంతిని నెలకొల్పటం పాకిస్తాన్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం.కాబట్టి మనం పాకిస్తాన్ ను ఆర్థికంగా దెబ్బతీసే విధంగా తగిన గుణ పాఠం చెప్పవలసిన సమయం ఆసన్నం అయిందని,కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతి అంశానికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ పాకిస్తాన్ తీవ్రవాద కార్యక్రమాలకు గట్టిగా బుద్ధి చెప్పాలన్నారు.

## చంచల్ గూడ జైలు ప్రధాన అధికారి నవాబ్ శివకుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన

### వెంకటగిరి ప్రభుత్వ పాఠశాల

### ఇన్చార్జి హెచ్ఎం జువ్వు శైలజ



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : హైదరాబాద్ షేక్‌పేట మండలం, వెంకటగిరిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఇన్‌చార్జి హెడ్ మాస్టర్ జువ్వు శైలజ చంచల్‌గూడ జైలు ప్రధాన అధికారి నవాబ్ శివకుమార్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినుల భద్రత మరియు రక్షణ అంశాలపై విస్తృతంగా చర్చించారు. విద్యార్థినుల భద్రతను బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన ముఖ్యమైన చర్యలపై నవాబ్ శివకుమార్ గౌడ్ వారి విలువైన సూచనలు మరియు ప్రాధాన్యమైన మార్గదర్శకాలను పంచుకున్నారు.భవిష్యత్తులో విద్యార్థినుల రక్షణ కోసం ఎన్జీఓల సహకారంతో వినూత్న కార్యక్రమాలు చేపట్టే అవకాశం పై కూడా అభిప్రాయాలను పరస్పరం పంచుకున్నారు. భద్రతా చర్యలు ప్రాథమిక స్థాయిలో అమలు చేయడానికి సమిష్టి ప్రణాళిక అవసరమని ఈ సందర్భంగా వివరించారు.




## కోళ్ల వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ సభకు తరలి వెళ్లిన నాయకులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 27.. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, చంద్రబాబు నాయుడు నగర్ వాసి కోళ్ల వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో పలువురు లాలాపేట్ రామ్ థియేటర్ వద్ద నుంచి బస్సులు కార్లల్లో వరంగల్ బహిరంగ సభకు బయలుదేరారు. ఈ సందర్భంగా కోళ్ల వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ స్పీచ్ ను వినేందుకు తాము అభిమానంతో బయలుదేరి వెళ్ళామన్నారు.

# శ్రీ లక్ష్మీగణపతి ఆలయ అభివృద్ధికే వ్యాపార సముదాయం

## ఆరోపణలు చేయడం కాదు.. దమ్ముంటే నిరూపించండి!!

## విలేకరుల సమావేశంలో ఆలయ కమిటీ ప్రతినిధుల బృందం వెల్లడి



**ఎల్బీనగర్, 27 ఏప్రిల్ :** వనస్థలిపురంలో ఎంతో ప్రసిద్ధిగాంచినటు వంటి శ్రీ లక్ష్మీగణపతి దేవాలయ అభివృద్ధి దేవాలయ అభివృద్ధి నిమిత్తమే వ్యాపార సముదాయం ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ కమిటీ ప్రతినిధుల బృందం స్పష్టం చేసింది. ఈ మేరకు ఆదివారం దేవాలయ సముదాయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ఆలయ కమిటీ చైర్మన్ బుద్దోలు అశోక్ కుమార్ గౌడ్, శ్రీ పద్మావతి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ కొలిశెట్టి లక్ష్మయ్య, రామాలయం చైర్మన్ టి.లక్ష్మణరావు, వైస్ చైర్మన్ మిట్టా రాంమోహన్, వైస్ చైర్మన్ కంచి కృష్ణ మోహన్, వైస్ చైర్మన్ డాక్టర్ ఉప్పల ప్రభాకర్, జనరల్ సెక్రెటరి తుమ్మగోటి లక్ష్మారావు, ట్రెజరర్ లగిశెట్టి బాలేశ్వర్, జాయింట్ సెక్రటరి వట్టం సురేష్, జాయింట్ ట్రెజరర్, దొంతుల అశోక్ కుమార్ తదితర ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనస్థలిపురంలోని శ్రీ లక్ష్మీగణపతి దేవాలయ అభివృద్ధికి దాదాపు 40 సంవత్సరాలుగా నిరంతర కృషి కొనసాగుతుందన్నారు. గత వారం రోజులుగా దేవాలయ వాణిజ్యసముదాయంపై కొందరు ఇష్టానుసారంగా ఆరోపణలు చేస్తున్న తీరు వారి యొక్క అనాలోచిత ఆలోచన విధానానికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. దైవ సన్నిధిలో సేవ చేయాలనుకునే వ్యక్తులు ధైర్యంగా ముందుకు వస్తే వారి సేవలను గుర్తించి ఖచ్చితంగా కమిటీలోకి తీసుకుంటామన్నారు. కానీ కొందరు వ్యక్తులు రాజకీయ కుట్రలో భాగంగా ఇతరులను ముందు పెట్టి శ్రీలక్ష్మీ గణపతి దేవాలయ అభివృద్ధిని, ఆలయ కీర్తిని అపాహస్యం చేసే విధంగా వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు. దేవాలయంలో ఖర్చు పెట్టే ప్రతి రూపాయికి, దాతలు ఇచ్చే విరాళాలు, వస్తు సామాగ్రి, హుండీ ఆదాయం, ఖర్చులు, పూజార్ల జీతభత్యాలు, సిబ్బంది జీతభత్యాలు, దేవుళ్ళ దీప దూప నైవేద్యాలు ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని విధాల ఆదాయ వనరులకు సంబంధించి ప్రతి రూపాయికి ఖచ్చితమైన లెక్క ఉందని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆలయ సముదాయంలో ఉన్నటువంటి వాణిజ్య దుకాణాలకు సంబంధించిన అంశంలో చిన్నపాటి ఫిర్యాదులు వచ్చిన మాట వాస్తవమేనని, ఆ ఫిర్యాదులపై ఆలయ కమిటీలో చర్చించి కచ్చితంగా నిర్ణయం తీసుకుంటామన్నారు. కానీ కొందరు వ్యక్తులు పనిగట్టుకొని ఆలయ ఆర్థిక లావాదేవీల విషయంలో తప్పుడు ఆరోపణలు చేయడం అత్యంత బాధాకరం అన్నారు. ఆరోపణలు చేసిన వ్యక్తులు ఎవరైతే ఉన్నారో వారు ముందుకు వచ్చి నిరూపిస్తే తాము దేనికైనా సిద్ధమని స్పష్టం చేశారు. కానీ వ్యక్తిగత ప్రయాణాల కోసం దేవుళ్ళపై అసత్య ఆరోపణలు చేస్తే మంచిది కాదని హితవు పలికారు. దాదాపు 1983 నుండి నేటి 2025 సంవత్సరం వరకు ఆలయ అభివృద్ధిలో కాలనీవాసులతోపాటు ఆలయ కమిటీల పాత్ర ఎంతో గొప్పది అన్నారు. మారుతున్న కాలానుగుణంగా కొన్ని నిర్ణయాలు తీసుకున్న మాట వాస్తవమేనని, ఖర్చులు పెరిగిపోవడంతో ఆదాయ వనరుల కోసం వ్యాపార వాణిజ్య సముదాయాల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. కానీ దేవుడి సేవ కోసం వినియోగించే ప్రతి రూపాయి పూర్తిగా పారదర్శకంగా బ్యాంకుల నుండి కొనసాగుతాయి అన్నారు. ఆలయ అభివృద్ధికి ఎంతో ఎందరో దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందించి ఆలయ అభివృద్ధికి తోడ్పాటు చేస్తున్న క్రమంలో అసత్య ఆరోపణలు చేసిన వ్యక్తులు ముందుకొచ్చి నిరూపించాలని కమిటీ ప్రతినిధుల బృందం సవాల్ విసిరారు. వ్యాపార సముదాయాలు ఉన్న ప్రాంతాల్లో కొద్దిపాటి ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, ఆలయం ముందున్న షాపుల్లో అధిక ధరలకు విక్రయిస్తున్న వస్తువులపై కూడా ఖచ్చితమైన నియంత్రణ ఉంటుందన్నారు. దాతలకు ఏ విధమైనటువంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి పారదర్శకంగా ఉండాలనే విషయంలో ఇప్పటికే ఆలయ ఆర్థిక లావాదేవీలు ఎయిట్ జి విధానంలో ఆర్థిక లావా దేవీలను అకౌంట్స్ విభాగం కొనసాగిస్తుందన్నారు. ఆలయ అభివృద్ధికి సహకరించాల్సిన వ్యక్తులు అనవసర ఆరోపణలు మాను కోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వంజరికుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి,

## ....ఎస్టీలుగా పునరుద్ధరించాలి....

## తెలంగాణ వంజరి సంఘం డిమాండ్



**సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 27** .....తెలంగాణలో నివసిస్తున్న వంజరి కులస్తుల సామాజిక ఆర్థిక అభివృద్ధి కొరకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ వంజరి సంఘ సమాలోచన సమావేశం లో ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.ఆదివారం తార్నాక లోని రాష్ట్ర వంజరి సంఘకార్యాలయంలో జరిగిన వంజరి కులస్తుల సమాలోచన సమావేశం పలు అంశాలపై తీర్మానాలు చేసింది. సభకు అధ్యక్షతన వహించిన తెలంగాణ వంజరి సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు కాలేరు విశ్వనాథ%శీ% మాట్లాడుతూ ఉప్పల్ భగాయత్ లో తెలంగాణ వంజరి ఆత్మగౌరవ భవన నిర్మాణం కు ప్రభుత్వము నిధులు కేటాయించకపోవడం బాధాకరమన్నారు.వెంటనే రూ. ఐదు కోట్ల రూపాయల నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నివసిస్తున్న వంజరి కులస్తులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా వంజరి కులస్తులు కోల్పోయిన ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరించాలని సమావేశం డిమాండ్ చేసింది. మూడు సంవత్సరాల నుండి సంఘంలో జరుగుతున్న వివిధ పరిణామాలపై సమావేశం సమీక్ష చేసింది. కార్యవర్గం పదవీకాలం ముగిసినందున వెంటనే ఎన్నికలు నిర్వహించాలని సమావేశం డిమాండ్ చేసింది. సహకార శాఖ ఇందులో వెంటనే జోక్యం చేసుకోవాలని ప్రభుత్వాన్ని సమావేశం కోరింది.ఈ కార్యక్రమంలో సంఘం మాజీ అధ్యక్షులు సాల్వేరు ముత్తయ్య, మైసరి మాణిక్ ప్రభు, సలహాదారులు కాలేరు సురేందర్ భానుక, ఆంజనేయులు, అఖిలభారత వంజరి సంఘం ఉపాధ్యక్షులు సాల్వేరు కృష్ణ, తెలంగాణ వంజరి సేవా సంఘం ఉపాధ్యక్షులు ఎదుగని హరినాథ్, రిజర్వేషన్ కమిటీ చైర్మన్ ముజకరి రవీందర్ కార్యదర్శి పోతాను కార్ లక్ష్మీనారాయణ, తెలంగాణ వంజరి సంఘం ఉపాధ్యక్షులు ఆముద్ద విజయ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లవంగు ఆంజనేయులు, దాత్రిక కాశీనాథ్, , క్యాదరి నర్సింగరావు దాత్రిక ధర్మరాజు, కాలేరు యుగంధర్, గోపాల్ రమేష్,తారక రాజేందర్ విటల్, నారాయణ, విటల్, రవి, కాలేరు శ్రీనివాస్, దేనుక అనిల్, ఆముద లక్ష్మణ్, నవతూ రాజేందర్,మైసరి పరమేశ్వర్, దొరే గంగరాజు, ఎదగని శ్రీనివాస్, బిలంకి నరసింహారావు, దాత్రిక లింగం, ఎదుగని కృష్ణమూర్తి, నిసంగి విద్యాసాగర్, నిసంగి సురేందర్ , నిసంగి నాగభూషణం, మహిళా సంఘ ప్రతినిధులు దాత్రిక సాయి రాజని,ఆరే గీత, తారక మహేశ్వరి, నిజామాబాద్ జిల్లా ప్రతినిధులు మాస్టర్ శంకర్ ,బూర్గుల వినోద్, ఎదుగని రాజ్ కుమార్, రత్నం సంతోష్, కొండేరి సతీష్, కరిపే అనిల్, విటల్ శరన్, ఎం. కే శ్రీనివాస్, దాత్రిక సంతోష్, సాల్వేరు కోటేశ్వరరావు, వివిధ జిల్లాల నుండి ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 27:** జగిత్యాల పట్టణం లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో అమా భాను యోగం సందర్భంగా శ్రీ సూర్య భగవానుకి, ప్రత్యేక పూజలు అనంతరం, ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు చిలుక ముక్కు నాగరాజు మాట్లాడుతూ ఆదివారం రోజు అమావాస్య తిథి ఉన్నట్లయితే ఆ తిథి ని అమా భాను యోగం అని పిలుస్తారు. జాతక చక్రం లోని రవి గ్రహ దోష నివారణ పూజలు చేసుకోవడానికి ఈ రోజు అత్యంత అనుకూలం. ఈ రోజున ఎవరయితే సూర్యునికి 3 దోసిట్లా నీరు చూపించి అర్ఘ్యం ఇస్తారో వారికి సూర్య భగవానుడు సంపూర్ణ ఆరోగ్యం తేజస్సు, యశస్సు, విద్య, బుద్ధి ప్రకాశత్వం ప్రసాదించును. అమా భాను యోగం ఆదివారం నాడు అమావాస్య తిథి ఉన్నట్లయితే చాలా దివ్యమైన రోజు. ఈరోజు సూర్యునికి సంబంధి ంచిన పర్వదినం. ఈ రోజు గొప్ప యోగవంత మైనదిగా భావిస్తారు. ఈ రోజు చేసే స్నానం, దానం, జపం, హెూమం లక్ష రెట్ల ఫలితం ఇస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి. ఈ రోజున గోధుమ రవ్వ పంచదార కలిపిన ప్రసాదం నివేదన చేసిన ద్వాదశ అధిత్యులుని పూజించిన పలితం కలుగును. నవగ్రహాలకు అధిపతి సూర్యభగవానుడు. ఆయన అనుగ్రహం ఉంటే ఎవరికైనా అసాధ్యమైనది అంటూ ఏదీ ఉండదు. సుర్యారాధనతో విద్యా, వ్యాపారాభివృద్ధి జరుగుతుంది. నిరుద్యోగులకు ఉద్యోగం లభిస్తుంది. అవివా హితులకు వివాహమవుతుంది. సంతానం కలుగుతుంది. మనఃశ్శాంతి లభిస్తుంది. ఆమిషం మధుపానం చ యః కరోతి రవేర్దినే సప్త జన్మ భవేద్రోగీ జన్మ కర్మ దరిద్రతా స్త్రీ తైల మధు మాంసాని హస్త్యజేత్తు రవేర్ధినేన వ్యాధి శోక దారిద్ర్యం సూర్య లోకం స గచ్ఛతి. యింతంటి పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగవానుకి, ప్రత్యేక పూజల అనంతరం, ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమములో ఫౌండర్ అండ్ చైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రేటరి వొడ్నాల శ్రీనివాస్, ధర్మకర్త భారతాల రాజసాగర, శ్రీధర్, కోట రమేష్, నాగేశ్వర్, సత్యనారయణ, మల్లారెడ్డి, వెంకటేశ్వర రావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు జన్మదిన వేడుకలు



**సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 27**... మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ సీనియర్ నాయకులు ఎన్. రాంచందర్ రావు జన్మదిన వేడుకలు తార్నాకలో నాయకులు, కార్యకర్తలు మధ్యన ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు పోచయ్య యాదవ్ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.



## శిల్పారామం అలరించినా వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు...

**మాదాపూర్ వార్త మిర్రర్ :** మాదాపూర్ లో ని శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం నృత్యోదయ కూచిపూడి డాన్స్ అకాడమీ గురువు డాక్టర్ ప్రసన్న రాణి శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. వినాయక కౌతం, శివ కౌత్వం, అభేరి తిల్లాన, గోవర్ధన గిరిధారి, కళింగ నర్తన తిల్లాన, రాజా రాజేశ్వరి అష్టకం, జనుత శబ్దం, భామాకలాపం, కాలభైరవాష్టకం , వర వీణ, అష్ట లక్ష్మి, ఆడెనమ్మా హరుడు, హనుమ చాలీసా, మహేశ్వరి మహంకాళి, నవ దుర్గాలు అంశాలను ధరణి, హిమాన్య, జ్యోతి, ఉన్నతి, హైందవి, కృతిక, సాన్విక, ఆనందిని, ప్రాధాన్య, తరుణి, తన్వి, ప్రాలేఖ్య, గాయత్రీ, పూరునిక, సుధీక్ష మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు. హంస అవార్డీ డాక్టర్ సరళ కుమారి, డాక్టర్ కోట్ల హనుమత రావు తెలుగు యూనివర్సిటీ రిజిస్ట్రార్ , శ్రీమతి ఉష గారు డి సి పి, రాచకొండ కమిషనరేట్, డాక్టర్ ఎం శ్రీలక్ష్మి ముఖ్య అతిధులు గ విచ్చేసి కళాకారులను అభినందించారు.



## మారుతి మిత్ర మండలి ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం

**కాప్రా,వార్త మిర్రర్,ఏప్రిల్ 27:** అన్ని దానాలకన్నా అన్నదానం గొప్పదని మారుతి మిత్ర మండలి ఆధ్వర్యంలో అమావాస్య అన్నదాన కార్యక్రమం చేపడుతున్నామని నిర్వాహకులు తెలిపారు.అన్నదానం అంటే, పేదలకు,అవసరమైన వారికి ఆహారం అందించడం అన్నారు.ఇది చాలా గొప్ప దానం అని నమ్ముతారని కుషాయిగూడ శివాంజనేయ దేవస్థానం అధ్యక్షుడు గట్టమనేని సుబ్బారావు అన్నారు.ఆదివారం చైత్ర అమావాస్య సందర్భంగా మారుతీ మిత్రమండలి ఆధ్వర్యంలో నిర్వహించే అమావాస్య అన్నదాన కార్యక్రమానికి ఆయన గుంటి ఆంజనేయులు యాదవ్, అల్లాదుర్గం సతీష్ లతో కలిసి అతిధిగా హాజరయ్యారు. ముందుగా పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మారుతీ మిత్రమండలి సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో మారుతి మిత్రమండలి అధ్యక్షుడు గురుమంచి అశోక్ చారి,ప్రధాన కార్యదర్శి వరుగంటి హనుమంతు,కోశాధికారి మచ్చబాబు గౌడ్,గోపాల్ రెడ్డి,గోపాల్ చారి తదితరులు పాల్గొన్నారు.



## కాశ్మీర్ ఉగ్రదాడుల పై నిరసన జ్వాలలు

**కల్వకుర్తి ఏప్రిల్ 27 వార్త మిర్రర్ ప్రతినిధి:-** పహల్గాంలో పర్యాటకుల పై జరిగిన ఉగ్రవాదుల దాడికి వ్యతిరేకంగా కల్వకుర్తి మండలం పరిధిలో పహల్గాంలో మృతులకు శివాజీ సేనా సమితి ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఉగ్రవాదం నశించాలి భారత్ మాతాకీ జై అంటూ పెద్ద ఎత్తు నినాదాలు చేశారు. ఉగ్రవాదం, మతోన్మాదం నశించి ప్రపంచశాంతి వర్ధిల్లాలనీ హిందూ సంఘ నాయకులు పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్ అనంతనాగ్ జిల్లా పహల్గాంలో పర్యాటకుల పై కాల్పులు జరిపిన ఉగ్రవాదులను వెంటనే శిక్షించాలని, ఈ చర్య చాలా హేయమైనదని, అనాగరిమని నిరసిస్తూ, అమరులైన వారికి జోహార్లు అర్పిస్తూ కొవ్వొత్తులతో నిరసన వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో శివాని సేన సమితి అధ్యక్షులు పురం శేఖర్ రెడ్డి, వివేకానంద, కొల్లూరు శ్రీధర్, వాగుల్ దాస్ నరేష్ గౌడ్, కుడుముల శేఖర్ రెడ్డి, బావుండ్ల మధు, మేకల శ్రీనివాసులు, దేవర్ల అంజి, పి. మహేశ్వర్ రెడ్డి, సిద్దయ్య గౌడ్, రామకృష్ణ, మల్లేష్, నక్క శ్రీనివాసులు, సంజీవ్ నారాయణ, కె.సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత:

**కల్వకుర్తి ఏప్రిల్ 27 వార్త మిర్రర్ ప్రతినిధి:-** కల్వకుర్తి మండలం జీడిపల్లి గ్రామానికి చెందిన ఉల్పర మరణించడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కెంచ ఆంజనేయులు తక్షణమే స్పందించి ఆర్థిక సహాయం గా రూ"5000 రూపాయలు అందించడం జరిగింది. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ భవిష్యత్తులో అన్ని రకాలుగా అండగా ఉంటానని అధైర్య పడవద్దనని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భీమ్లా నాయక్,రమేష్ గౌడ్, కిష్టారెడ్డి, కెంచరాములు, వెంకటేష్ గౌడ్,భీమయ్య, శంకర్, కే,రాములు,కే.సత్య నారాయణ,పి.నిరంజన్ గౌడ్,శ్రీధర్,పి.వెంకటాయ గౌడ్, ఎం.భాస్కర్,టి.ఆంజనేయులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెంపుడు జంతువుల ఆరోగ్య ప్రయోజనాలకోసమే
# మా ఫుడ్ తయారు అవుతుంది..

**శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :** పెంపుడు జంతువుల ఆహారంతో మా ప్రయాణంలోని మొదటి దశలో పెంపుడు జంతువుల జీవితచక్రంలోని ప్రతి దశకు ఆరోగ్యకరమైన పెంపుడు జంతువుల పోషణను అందించడం ద్వారా ఈ అంతరాన్ని తగ్గించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. తదుపరి దశలో పెంపుడు జంతువులకు వివిధ ఆరోగ్య పరిస్థితులకు అనుకూలీకరించిన పరిష్కారాలను పరిచయం చేస్తాము, పెంపుడు జంతువుల లక్ష్య పోషకాహార అవసరాలకు విస్తృత శ్రేణి పరిష్కారాలను అందిస్తాము అని అన్నారు. న్యూట్రిషన్ ఎన్ ఎక్స్ టి ఇప్పుడు పేరెంట్ 360 మరియు ప్రొవెట్ అప్లికేషన్‌లతో డిజిటల్ పెంపుడు జంతువుల సంరక్షణ పర్యావరణ వ్యవస్థను కూడా ఆవిష్కరించింది. డిజిటల్ ప్లాట్‌ఫామ్ పేరెంట్ 360 ప్రతి పెంపుడు జంతువు తల్లిదండ్రులకు తమ ప్రేమ మరియు సంరక్షణను తమ ప్రియమైన పెంపుడు జంతువులకు విస్తరించడానికి 24/7 మద్దతు వ్యవస్థను అందిస్తుంది. ఈ డిజిటల్ యాప్ పెంపుడు జంతువులకు నిర్దిష్ట పోషకాహారం మరియు శరీర స్థితి విశ్లేషణ సాధనాలు, ఆరోగ్యం మరియు టీకా రికార్డులు మరియు షెడ్యూలర్లు, యాక్టివిటీ ట్రాకర్లు, వీడియో కాల్ ద్వారా వెటర్నరీ డాక్టర్లను కలవటం , హోమ్ మరియు క్లినిక్ సందర్శనలు, కమ్యూనిటీల నిర్మాణం , మార్కెట్‌ప్లేస్ మరియు పెంపుడు జంతువుల తల్లిదండ్రులకు 24/7 మద్దతు ఇవ్వడానికి ఏఐ ఆధారిత చాట్‌బాట్ ద్వారా పశువైద్యులతో కనెక్ట్




అవుతుంది. ప్రోవెట్ ' డిజిటల్ అప్లికేషన్ ప్రతి వెటర్నరీ ప్రాక్టీషనర్‌కు అంతర్నిర్మిత విశ్లేషణలు మరియు పెంపుడు జంతువుల తల్లిదండ్రులతో 24/7 సజావుగా కనెక్టివిటీతో ఇంటిగ్రేటెడ్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ సొల్యూషన్‌ను అందిస్తుంది. ఈ డిజిటల్ యాప్‌లు అన్ని పెంపుడు జంతువుల తల్లిదండ్రులు మరియు వెటర్నరీ ప్రాక్టీషనర్లకు ఉచితంగా అందుబాటులో ఉన్నాయి. ప్రతి పెంపుడు జంతువు, ఒక కుటుంబ సభ్యుడు ఏ విధంగా అయితే అర్హమైన పోషణ, ఆరోగ్యం, సంరక్షణ మరియు శ్రద్ధను పొందుతారో అదే విధమైన విశ్వసనీయ పర్యావరణ వ్యవస్థను సృష్టించడం మా లక్ష్యం.పశువైద్య నైపుణ్యంలో బలమైన పునాది మరియు పెంపుడు జంతువుల జీవితాలను మెరుగుపరిచాలనే హృదయపూర్వక లక్ష్యంతో, న్యూట్రిషన్ ఎన్ ఎక్స్ టి యొక్క తాజా ఆఫర్ పెంపుడు జంతువుల సంరక్షణ పరిశ్రమలో శాశ్వత ప్రభావాన్ని చూపడానికి సిద్ధంగా ఉంది.

# ఓరుగల్లు బాట పట్టిన ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్

### బండెనక బండి కట్టి పయనమైన గులాబీ దండు
### వాడవాడలా బీఆర్ఎస్ జెండాల ఆవిష్కరణ
### పెద్ద ఎత్తున కేడర్ను తరలించిన ఎమ్మెల్యే బండారి
### కాప్రాదారులన్నీ ఓరుగల్లుకే

కాప్రా,వార్తా మిర్రర్,ఏప్రిల్ 27:తెలంగాణ కోసమే పుట్టి తెలంగాణను సాధించి 25 ఏండ్ల పండుగ సందర్భంగా ఓరుగల్లు తెలంగాణ గులాబీ తోటలా మారిందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.ఆదివారం జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ జాతరకు ఓరుగల్లులో బాహుబలి వేదిక కనీవినీ ఎరుగని రీతిలో సర్వాంగ సుందరంగా తీర్చిదిదా మన్నారు. చలో వరంగల్ అంటూ మహాసభ వైపు సాగుతున్న రహదారులన్నీ గులాబీ సేనల ఈలలు,జై తెలంగాణ నినాద ాలతో మారు మ్రోగిందన్నారు.గులాబీ జెండా పట్టి,బండెనక బండి కట్టి, ఎడ్లబండ్లు మొదలు తీరొక్క వాహన శ్రేణులన్నీ



రయ్యిరయ్యిన గులాబీ సంబురానికి దూసుకుపోతున్నాయి. ఉప్పల్ నియోజకవర్గం నుంచి సుమారు 5000 మంది నాయకులు,కార్యకర్తలు తరలి వచ్చారన్నారు.కాంగ్రెస్ గ్యారెంటీల గారడీలో అగమైన రైతన్నలు,రైతు కూలీలు, దగాపడ్డ ఆడబిడ్డలు,ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డ ఆటో డ్రైవర్లు, కొలువుల కల చెదిరిపోయిన నిరుద్యోగులు, వంచనకు గురైన చిరుద్యోగులు,కార్మికులు సహా సబ్బండ వర్ణాలవారు రాష్ట్రం నలుమూలల నుంచీ స్వచ్ఛందంగా సభకు వచ్చారన్నారు. ఊరూరా, వాడవాడలా బీఆర్ఎస్ జెండాలను ఎగరేసి సభా ప్రాంగణం ఎల్కతుర్తి వైపు గులాబీ సైనికులు కదులుతున్నారు. మార్పు అంటూ నమ్మి ఎన్నుకున్న సర్కారు పాలనలో ఆశలు సన్నగిల్లిన జనమంతా ఆర్తిగా సభా వేదిక పైనుంచి జననేత కేసీఆర్ చూపే దశ దిశ కోసం గులాబీ దళం ఎదురుచూస్తుందన్నారు.ఉప్పల్ నియోజకవర్గం నుంచి ఓరుగల్లు సభకు తరలివచ్చిన కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభినందించారు.

# కాంగ్రెస్‌పై కేసీఆర్ విషం కక్కారు

### తెలంగాణ మంత్రుల ఫైర్

**హైదరాబాద్:** కేసీఆర్ మనసంతా విషంతో నిండిపోయిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆయన ప్రసంగం మొత్తంలో కాంగ్రెస్‌ను విలన్‌లా చిత్రీకరించడం తప్ప ఇంకేమీ లేదని విమర్శించారు. మంచి సలహాలు, సూచనలు ఇస్తారేమోనని కేసీఆర్ ప్రసంగం విన్నామని, అందులో ఏమీ లేదని ఎద్దేవా చేశారు. భారాస రజతోత్సవాల సందర్భంగా ఎల్కతుర్తిలో భారాస అధినేత కేసీఆర్ చేసిన ప్రసంగంపై మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ తీరును తప్పుబట్టారు. "గత సీఎం పరిపాలన వల్ల ధనిక రాష్ట్రం అప్పులపాలైంది. అప్పులున్నా.. ప్రజలకు సంక్షేమం అందిస్తున్నాం. తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్‌ను విలన్‌గా చిత్రీకరిస్తున్నారా? కడుపంతా విషం నింపుకొని కేసీఆర్ మాట్లాడటం బాధ కలిగించింది. రెండుసార్లు భారాసకు అధికారం ఇస్తే.. ఎలా కొల్లగొట్టారో ప్రజలు గమనించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి.. మంచి సలహాలు ఇస్తారని ఎదురుచూశాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఐదారు పర్యాయాలు అసెంబ్లీ జరిగింది. కేవలం రెండుసార్లే కేసీఆర్ వచ్చారు. అధికారంలో ఉన్నప్పుడు సచివాలయానికి కూడా కేసీఆర్ వెళ్లలేదు.

కేసీఆర్ దొర మాదిరిగా పరిపాలిస్తే.. మా ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలకు అందుబాటులో ఉంది. ప్రజలకు కాంగ్రెస్ అందిస్తున్న మంచి పాలన గురించి తట్టుకోలేక కేసీఆర్ విషం కక్కారు. గతంలో వరి వేస్తే ఉరి అని చెప్పి.. కేసీఆర్ మాత్రం 150 ఎకరాల్లో వరి వేశారు. దెయ్యాలు వేదాలు వల్లించినట్లు కేసీఆర్ మాట్లాడుతున్నారు. గత భారాస ప్రభుత్వం కాంట్రాక్టర్లకు రూ.82 వేల కోట్లు బకాయిలు పెట్టింది. సర్పంచులకు కాంగ్రెస్ బకాయిలు పెట్టిందని కేసీఆర్ అంటున్నారు. మా ప్రభుత్వం వచ్చాక సర్పంచులే లేరు. మా ప్రభుత్వంలో సర్పంచులు ఒక్క రూపాయి పని కూడా చేయలేదు. అధికారంలోకి రావాలని కేసీఆర్ పగటికలలు కంటున్నారు. భారాస సభకు ఆటంకాలు సృష్టించామని కేసీఆర్ ఆరోపించారు. సభకు అసలు ఆటంకం సృష్టించలేదు.. మేం ఇబ్బంది పెట్టి ఉంటే సభ జరిగేదా? ఆ పార్టీ నేతలు అడిగినన్ని బస్సులను సభకు పంపాం. గత సీఎం పరిపాలన వల్ల ధనిక రాష్ట్రం



అప్పులపాలైంది.యూనివర్సిటీ ఆస్తులు అమ్ముతున్నామని కేసీఆర్ ఆరోపించారు. అసలు యూనివర్సిటీ ఆస్తులను మేం ఎక్కడ విక్రయించాము? ఈ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి మాటను నెరవేరుస్తోంది. కేసీఆర్ తెచ్చిన ధరణిలో ఎన్ని కుంభకోణాలు జరిగాయో అందరికీ తెలుసు. 'ధరణి' గురించి కేసీఆర్ ఎందుకు ప్రస్తావించలేదు. ఈ ప్రభుత్వం పేదలకు ఇస్తున్న సన్నబియ్యం గురించి ఎందుకు మాట్లాడలేదు? కాళేశ్వరం ప్రాజెక్టు ప్రపంచంలో 8వ అద్భుతం అని చెప్పుకొన్నారు. కానీ, ఇవాళ ఆ ప్రాజెక్టు పనికిరాదని జాతీయ డ్యామ్ సేఫ్టీ కమిటీ నివేదిక ఇచ్చింది. ఏ అంశంపై ఎప్పుడు అసెంబ్లీ పెట్టమంటారో కేసీఆర్ చెప్పాలి. కేసీఆర్ చెప్పిన అంశంపై అసెంబ్లీ చర్చకు మేం సిద్ధం. భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని బీసీ నేతకు ఇవ్వాలి. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని ఉద్యమం రోజుల్లో చెప్పారు. అది ఎలాగూ చేయలేదు.. కనీసం ప్రతిపక్ష నేత హోదాను అయినా దళితుడికి ఇవ్వొచ్చు కదా..! కేసీఆర్ పగటి కలలను తెలంగాణ ప్రజలు నిజం కానివ్వరు. ఆయన పడగొడితే పడిపోవడానికి ఇది బొమ్మరిల్లు కాదు. మళ్లీ సీఎం అవుతానని భ్రమపడుతూ.. ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారు" అని పొంగులేటి అన్నారు.అధికారం పోయిందని అక్కసు: సీతక్కఅధికారం పోయిందనే అక్కసును మాజీ సీఎం కేసీఆర్ వెళ్లగక్కారని మంత్రి సీతక్క విమర్శించారు. అధికారం పోయిన తర్వాత ఆయన కుటుంబంలో చీలికలు వస్తున్నాయని బాధపడుతున్నారు తప్ప.. ప్రజల కోసం కాదని అన్నారు. "కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల్లోనే 59 వేల ఉద్యోగాలు ఇచ్చింది. పార్టీ రజతోత్సవ వేళ ఎవరైనా పార్టీ త్యాగాలు, గొప్పదనాలు చెప్పుకొంటారు. కానీ, కేసీఆర్ మాత్రం కాంగ్రెస్‌ను విమర్శించేందుకే సభ పెట్టారు. పేద మహిళల కోసం ఉచిత ఆర్టీసీ ప్రయాణం కల్పిస్తే.. వారిని అవమానిస్తున్నారు. కేసీఆర్ అంతదారుణంగా పోలీసు వ్యవస్థను ఇంకెవరూ వాడుకోలేదు. అధికారంలో ఉన్నన్ని రోజులూ పోలీసులను తన ఫామ్‌హౌజ్ వద్ద కాపలా ఉంచారు. ప్రజలు నిరసన తెలిపే అవకాశం లేకుండా ఇందిరాపార్క్ వద్ద ధర్నాచౌక్ మూసివేయించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెరిపించిన ధర్నాచౌక్ వద్ద ఆయన కుమార్తె ధర్నాలు చేస్తున్నారు. అసెంబ్లీలో మాట్లాడే సమస్యలను ఉత్తికబుర్లని అవమానించారు. అలాంటి వ్యక్తికి మళ్లీ అసెంబ్లీలో అడుగు పెట్టే నైతిక హక్కు ఉందా?" అని సీతక్క ప్రశ్నించారు.కేసీఆర్ గర్వం ఇంకా తగ్గలేదు: జూపల్లిప్రజలు ఓడించి ప్రతిపక్షంలో కూర్చుబెట్టినా.. కేసీఆర్‌లో ఇంకా గర్వం తగ్గలేదని మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యాఖ్యానించారు. పార్టీ రజతోత్సవ వేదికపై కేసీఆర్ మినహా ఒక్క నేత అయినా మాట్లాడకుండా నిరంకుశంగా వ్యవహరించారని అన్నారు. భారాస నేతలు నిజాయితీపరులైతే.. ఆ పార్టీ ఖాతాలో రూ.వేల కోట్లు ఎలా ఉన్నాయని ప్రశ్నించారు. " కాళేశ్వరం కార్పొరేషన్ ఎండీగా ఉన్న ఉద్యోగి దగ్గర ఇవాళ రూ.200 కోట్లు దొరికాయి. ఆయనే అంత సంపాదించారంటే.. కేసీఆర్ కుటుంబం ఇంకెంత దోచుకుందో అర్థం చేసుకోవాలి. దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పి ఇచ్చారా?పదేళ్లు ప్రైవేటు వ్యక్తి చేతిలో ఉన్న కంచ గచ్చిబౌలి భూములను ఎందుకు పట్టించుకోలేదు. బంగారు బాతులాంటి ఔటర్ రింగ్‌రోడ్డును 30 ఏళ్లకు అప్పనంగా అమ్మలేదా? ఏ తప్పూ చేయకపోతే ఫోన్ ట్యాపింగ్ కేసు నిందితులు విదేశాల్లో ఎందుకు దాక్కున్నారు?" అని జూపల్లి ప్రశ్నించారు.కేసీఆర్ అవకాశవాది: పొన్నం ప్రభాకర్ కేసీఆర్ అవకాశవాదిలా మాట్లాడారని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. " సోనియా గాంధీ వల్లే తెలంగాణ వచ్చిందని కేసీఆర్ అనలేదా?ఇవాళ విలన్ అంటున్నారు. తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన వారికి ఆ సభా వేదికపై ఎందుకు నివాళి అర్పించలేదు. పార్టీ పదవులను బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఎవరికైనా ఇచ్చారా" అని నిలదీశారు.

## రాయికల్ లో మద్యానికి బానిసయిన వ్యక్తి మృతి

**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 27:** మృతుడు అయిన కురిసేంగా బొజ్జిరావు,



వయస్సు సుమారు 45 సం.రాలు గ్రామం తిర్యాణి మండలం, ఆసిఫాబాద్ జిల్లా అనేవ్యక్తి గత రెండు నెలల నుండి జగిత్యాల జిల్లా రాయికల్ కు వచ్చి కూలి పని చేసుకుంటూ బ్రతుకుతున్నాడు. వచ్చిన డబ్బులతో రోజూ మద్యం తాగుతూ తిరిగేవాడు. ఆదివారం రోజు 27-04-2025 న సాయంత్రము 6.30 గంటలకు అట్టి వ్యక్తి రాయికల్ శివారు, మైతాపూర్ రోడ్ మూడు బొమ్మల దగ్గర రోడ్డు పక్కన పడిపోయి చనిపోయిఉన్నాడు. శవాన్ని జగిత్యాల ఆసుపత్రి మార్చురీ రూమ్ కు తరలించి, ఇట్టి విషయం అతని కుటుంబసభ్యులకు తెలియజేయనైనది. వారు వచ్చిన తరువాత అన్ని వివరాలు తెలుపబడును అని రాయికల్ ఎస్ ఐ సుధీర్ రావు తెలిపారు

## రజతోత్సవ సభ విజయవంతానికి కృషిచేసిన భువనగిరి మండల ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు

### బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి :బీఆర్ఎస్ పార్టీ వరంగల్ లో నిర్వహించిన రజతోత్సవాల సభను పైళ్ల శేఖర్ రెడ్డి నాయకత్వంలో మాతో కలిసి నడిచి, సభ విజయవంతానికి కృషిచేసిన భువనగిరి నియోజకవర్గ ప్రజలకు,మా తాజ్ పూర్ గ్రామ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ సభ విజయవంతానికి కృషి చేసిన మనం, కెసిఆర్ ఇచ్చిన స్ఫూర్తితో భువనగిరి నియోజకవర్గంలో ప్రజల పక్షాన నిలబడి ప్రజలకు, రైతులకు అండగా నిలబడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే స్ఫూర్తితో విజయం సాధించాలని కోరారు

## పహల్గాం దాడిని చిత్రీకరించిన రీల్స్ వీడియోగ్రాఫర్

### కీలక ఆధారం ఎన్ఐఏ చేతికి

పహల్గాం దాడికి సంబంధించిన అత్యంత కీలక ఆధారమైన ఓ వీడియో ఇప్పుడు ఎన్ఐఏ చేతికి వచ్చింది. బైసరన్‌కు వచ్చే టూరిస్టుల కోసం రీల్స్‌ను చిత్రీకరించే ఓ స్థానిక వీడియో గ్రాఫర్ ఈ దాడి మొత్తాన్ని కెమెరాలో బంధించాడు. దాడి జరిగే సమయంలో అతడు ఓ చెట్టుపై దాక్కొని మొత్తాన్ని చిత్రీకరించాడు. ఆ వీడియోల ఆధారంగా జరిగిన దారుణాన్ని ఓ వరుసక్రమంలో తెలుసుకొనేందుకు జాతీయ దర్యాప్తు సంస్థకు కీలకంగా మారాయి. ఉగ్రవాదులు రెండు గ్రూపులుగా విడిపోయి లోయలో వేర్వేరు దిక్కుల నుంచి కాల్పులు జరిగినట్లు అధికారులు గుర్తించారు. తొలుత ఇద్దరు ఉగ్రవాదులు సందర్శకులను ముస్లిం మతాచారాన్ని పాటించమని బెదిరించారు. ఆ తర్వాత దాదాపు నలుగురిని కాల్చి చంపారు. దీంతో ఒక్కసారిగా భయాందోళనలు మొదలయ్యాయి. సందర్శకులు తలోదిక్కులకు పారిపోగా.. జిప్‌లైన్ అనే ప్రదేశం నుంచి మరో ఇద్దరు ఉగ్రవాదులు బయటకు వచ్చి కాల్పులు మొదలుపెట్టారు. "ఈ ఫొటోగ్రాఫర్ ప్రాణాలు కాపాడుకోవడానికి పరిగెత్తి.. తూటాలను తప్పించుకోవడానికి చెట్టు కొమ్మపై దాక్కొన్నాడు. ఆ తర్వాత మొత్తం చిత్రీకరించాడు" అని ఓ సీనియర్ అధికారి వెల్లడించాడు. జాతీయ దర్యాప్తు సంస్థ అతడిని ప్రశ్నించి ఆధారాలు సేకరించింది. ఉగ్రవాదులు, వారికి సహకరించిన ఓవర్ గ్రౌండ్ వర్కర్లను గుర్తించేందుకు ఈ వీడియో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఉగ్రవాదులు స్థానికుల నుంచి రెండు ఫోన్లు కూడా లాక్కొనట్లు దర్యాప్తు బృందాలు గుర్తించాయి. వీటిల్లో ఒకటి సందర్శకుడిది కాగా.. రెండోది స్థానికులది. ఇప్పుడు వాటిని ట్రాక్ చేసేందుకు యత్నిస్తున్నారు. వీటి ఆధారంగా ఉగ్రవాదుల ప్రస్తుత లొకేషన్లు కూడా కనుగొనే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. దాడి తర్వాత నుంచి అవి స్విచ్ఛాఫ్ అయినట్లు గుర్తించారు. ఇక ఘటనా స్థలం నుంచి ఏకే-47, ఎం4 రైఫిల్ ఖాళీ తూటాలను గుర్తించారు.

### పర్యాటకులను చంపేందుకు..
### 22 గంటల పాటు ట్రెక్కింగ్..!

పహల్గాం ఉగ్రదాడి ఘటన యావత్ దేశాన్ని ఉలిక్కిపాటుకు గురి చేసింది. పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన మారణహోమానికి సంబంధించిన అంశంపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ క్రమంలోనే ఓ కీలక విషయం వెలుగులోకి వచ్చింది. పర్యాటకులను చంపేందుకు టెర్రరిస్టులు పెద్ద ప్రణాళిక రచించారు. ఉగ్రవాదులు పహల్గాంకు చేరుకునేందుకు దాదాపు 22 గంటల పాటు ట్రెక్కింగ్ చేసినట్లు దర్యాప్తులో తేలిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. తమ ప్రణాళికను అమలు చేసేందుకు కోకెర్నాగ్ అడవుల నుంచి బైసరన్ లోయ వరకు కాలి నడకన వచ్చినట్లు తెలుస్తోంది. 25 మందికి పైగా పురుషులను లక్ష్యంగా చేసుకుని దారుణంగా హత్య చేశారు. దాడి సమయంలో ఉగ్రవాదులు ఒక స్థానికుడు, పర్యాటకుడి నుంచి రెండు మొబైల్ ఫోన్లు దొంగలించినట్లు సమాచారం. ఈ మారణహోమంలో మొత్తం నలుగురు ఉగ్రవాదులు పాల్గొన్నారు. వీరిలో ముగ్గురు విదేశీయులు కాగా.. మరొకరు స్థానిక ఉగ్రవాది ఆదిల్ థోకర్‌గా గుర్తించినట్లు వర్గాలు తెలిపాయి. అనంత్‌నాగ్ జిల్లాలోని బిజ్‌బెహారాకు సమీపంలోని గురీ అనే చిన్న గ్రామం చెందిన ఆదిల్.. టీనేజ్‌లో ఉండగానే పలు నిషేధిత ఉగ్ర సంస్థలకు చెందినవారికి దగ్గరగా మెదిలాడు. 2018లో దక్షిణ కశ్మీర్‌లో జరిగిన ఓ ఉగ్రవాది అంతిమయాత్రలో పాల్గొన్నాడు. అదే ఏడాది పాక్ నుంచి విద్యార్థి వీసా సాధించి వాఘా సరిహద్దు దాటాడు.

కశ్మీర్ అభివృద్ధిని ఓర్వలేకే ఉగ్రదాడి.. పహల్గాం ఘటనపై ప్రధాని మోదీ

అలా వెళ్లిన అతడు ఉగ్రవాదిగా తిరిగి వచ్చి సొంతగడ్డపైనే అకృత్యాలకు పాల్పడ్డాడు. కాగా.. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు పహల్గాం ఘటనపై ఎన్ఐఏ బృందాలు విచారణ ప్రారంభించాయి. ఈ క్రమంలోనే ఉగ్రవాదులు వేసిన పథకానికి సంబంధించిన కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.

### పాక్ పౌరులు భారత్‌లోనే ఉంటే..
### మూడేళ్ల జైలు, రూ.3 లక్షల జరిమానా!

**ఇంటర్నెట్ డెస్క్:** పహల్గాం ఉగ్రదాడినేపథ్యంలో పాకిస్థాన్ విషయంలో భారత్ కఠిన చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగా ఆయా వీసాల కింద భారత్‌లో ఉన్న పాక్ పౌరులను నిర్ణీత గడువులోగా స్వదేశానికి వెళ్లిపోవాలని ఆదేశించింది. అయితే, ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించి ఎవరైనా గడువు దాటినా ఇక్కడే ఉంటే.. ఇటీవల తీసుకొచ్చిన చట్టం ప్రకారం వారిని అరెస్టు చేయొచ్చు. విచారణ చేపట్టి.. గరిష్ఠంగా మూడేళ్ల జైలు శిక్ష, లేదా రూ.3 లక్షల జరిమానా, లేదా రెండూ విధించే అవకాశం ఉంది. 'సార్క్' వీసాల కింద భారత్‌లో ఉన్న పాకిస్థానీయులు ఏప్రిల్ 26లోపు దేశాన్ని వీడాలని కేంద్రం ఇటీవల ఆదేశించింది. వైద్య వీసాల కింద వచ్చినవారికి ఈ నెల 29వరకు గడువు ఇచ్చింది. బిజినెస్, విజిటర్, స్టూడెంట్ తదితర 12 విభాగాల్లో వీసాలు ఉన్నవారు ఏప్రిల్ 27 నాటికి వెళ్లిపోవాలని స్పష్టం చేసింది. ఏప్రిల్ 4 నుంచి అమల్లోకి వచ్చిన 'ఇమిగ్రేషన్ అండ్ ఫారినర్స్ యాక్ట్- 2025' ప్రకారం.. గడువు తీరిపోయినా ఇక్కడే ఉండటం, వీసా నిబంధనలు ఉల్లంఘించడం, నిషేధిత ప్రాంతాలను సందర్శించడం వంటి సందర్భాల్లో మూడేళ్ల జైలుశిక్ష, రూ.3 లక్షల వరకు జరిమానా విధించవచ్చు.ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాక్ జాతీయులను గుర్తించి వారిని వెనక్కి పంపించే ఏర్పాట్లు చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఇప్పటికే అన్ని రాష్ట్రాలను కోరారు.

# మనుషుల అంత్యక్రియల్లో పాల్గొని స్నానం చేస్తున్న శునకం ..

## జగిత్యాలలో వింత సంఘటన

**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 27:**కలియుగంలో మానవ సంబంధాలు రోజురోజుకూ క్షీణిస్తున్నాయి. స్వార్థంతో నిండిన మనుషుల మధ్య ప్రేమ, దయ కరువవుతోంది. ఇలాంటి సందర్భాల్లోనే మనుషుల కంటే కుక్కలు నయ్యం.. అంటూ కొంతమంది విసుక్కుంటారు. ఆ విసుక్కోవటంలోనే అసలు చమత్కారం దాగుంది. కొన్నిసార్లు ఆ మూగజీవాలు చూపించే ప్రేమ, విశ్వాసం నిజంగానే ఆ చీత్కారాన్ని నిజం చేస్తూ.. మనుషులను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తాయి. మనుషులు బంధాలను మరిచిపోతున్న ఈ రోజు.. ఒక మూగజీవి చూపించే ప్రేమ గుండెను పిండేస్తోంది. జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్‌లో ఒక వీధి కుక్క చేస్తోన్న పని ఆ ఊరి వాళ్లందరినీ కదిలిస్తోంది. ఆ గ్రామంలో ఎవరైనా చనిపోతే, ఆ కుక్క కన్నీటితో కాకపోయినా, విశ్వాసంతో వారి అంతిమ యాత్రలో పాల్గొంటోంది. ఇలా ఒక్కరో ఇద్దరి అంతిమ యాత్రలో కాదు.. ఆ ఊరిలో ఎవరు చనిపోయినా సరే.. తాను వెళ్లి వారి చివరి మజిలీలో పాల్గొంటూ.. ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తోంది. లక్ష్మీపూర్ గ్రామంలో ఒక వీధి కుక్క గత కొన్ని నెలలుగా వింతగా ప్రవర్తిస్తోంది. ఆ ఊరిలో ఎవరైనా చనిపోతే చాలు.. ఆ శునకం వారి అంత్యక్రియల్లో తప్పకుండా పాల్గొంటోంది. బంధువులు దుఃఖంతో శ్మశానానికి వెళ్తుంటే..



ఈ మూగజీవి కూడా వారి వెంటే నడుస్తుంది. మృతదేహాన్ని దహనం చేసే వరకు అక్కడే నిశ్శబ్దంగా నిలబడి ఉంటుంది. అంత్యక్రియలు పూర్తయిన తర్వాత బంధువులందరూ ఊరిలోని చెరువులో స్నానం చేస్తుంటే, ఆ కుక్క కూడా వారితో పాటు స్నానం చేసి ఆ తర్వాత ఇంటి వరకు వెళ్తోంది. ఇంతటితో ఆగకుండా.. మృతుని కోసం నిర్వహించే కర్మకాండల సమయంలో కూడా ఆ శునకం శ్మశానం వరకు వస్తోంది. కర్మకాండలు పూర్తయ్యే వరకు అక్కడే ఓపికగా నిలబడి ఉంటుంది. ఇది ఒక్కసారి జరిగితే అనుకోకుండా జరిగిందని అనుకోవచ్చు. కానీ, గత కొన్ని నెలలుగా గ్రామంలో ఎవరి చావు సంభవించినా ఈ కుక్క ఇలాగే చేస్తోంది. కర్మకాండలు జరిగేటప్పుడు కూడా శ్మశానానికి వచ్చి, తంతు పూర్తయ్యే వరకు అక్కడే ఉంటుంది. మొదట్లో గ్రామస్తులు ఆ కుక్క ప్రవర్తనను పెద్దగా పట్టించుకోలేదు. కానీ.. కొన్ని నెలలుగా గ్రామంలో ఎవరు మృతి చెందినా ఆ కుక్క వారి బంధువుల వెంట శ్మశానానికి వెళ్లడం చూసి వారంతా ఆశ్చర్యపోతున్నారు. మానవుల్లో కొరవడిన మానవత్వాన్ని, మమకారాన్ని ఒక మూగజీవి చూపించడం అందరిని విస్మయానికి గురిచేస్తోంది. ఆ కుక్కకు మనుషుల బాధ ఎలా తెలుస్తుందో, ఎందుకు అలా చేస్తుందో ఎవరికీ అర్థం కావడం లేదు. కానీ, దాని ప్రవర్తన మాత్రం గ్రామస్తులందరినీ కదిలిస్తోంది. నిశ్శబ్దంగా తోడు రావటం, విశ్వాసంగా నిలబడటం మాత్రం చనిపోయిన వారి కుటుంబాలకు ఒక తెలియని ఓదార్పునిస్తోంది. ఈ చిన్నారి ప్రాణి చూపించే ఈ గొప్ప ప్రేమను చూసైనా మనుషులు మారతారేమో..! ప్రస్తుత రోజుల్లో మనుషుల్లోని ప్రేమ, దయ అనే బావాలు కరువవుతున్న వేళ.. ఇలాంటి శునకాల నుంచి నేర్చుకోవాల్సింది ఎంతో ఉంది. మనసులే లేని చాలా మంది మనుషుల కంటే.. ప్రేమ చూపించే ఈ జంతువే ఎంతో గొప్పది కదా..!

# మేడే ను జయప్రదం చేయాలి

## మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

మిర్యాలగూడ ఏప్రిల్ 27:- (వార్త మిర్రర్) ప్రపంచ కార్మికుల దినోత్సవం అయిన మే డే ను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో మేడే కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడాను కార్మికులు తమ హక్కుల సాధన కోసం పోరాటాలు నిర్వహించారని ఎంతోమంది కార్మికుల ప్రాణ త్యాగాల ఫలితంగా కార్మికుల హక్కులు సాధించబడ్డాయని తెలిపారు. కార్మికుల హక్కులను చట్టాలను రద్దు చేసేందుకు బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఆరోపించారు. 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్లుగా రూపొందించి చూస్తున్నారని విమర్శించారు కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాలు అమలులోకి వస్తున్నాయని వీటిని తిప్పి కొట్టేందుకు కార్మికులు ఐక్యంగా ఉండి బలమైన పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం మత విద్వేషాలను రెచ్చగొట్టి తమ పదవులు కాపాడుకోవాలని ప్రయత్నిస్తున్నాయని మతో న్మాద కార్పొరేట్ బిజెపి విధానాల వల్ల దేశంలో కుల, మత, ప్రాంతీయ వైశమ్యాలు, దురహంకారములు పెరుగుతున్నాయన్నారు. కార్మిక వర్గ ఐక్యతకు విశాల కార్మికు ఉద్యమ ప్రయోజనాలకు అత్యంత ప్రమాదకరంగా మారాయన్నారు. కార్మికులకు కనీస వేతనం ఇరువై వేలు వేతనం



అమలు చేయాలని అరులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఐక్యంగా ఉండి పోరాడాల్సిన అవసరం వచ్చిందని చెప్పారు. మేడే రోజున గ్రామ గ్రామాన వాడ వాడన కార్మిక జెండాలను ఎదురవేయాలని పిలుపునిచ్చారు. మే డే రోజు సాయంత్రం మిర్యాలగూడ పట్టణంలో జరిగే భారీ ప్రదర్శనకు కార్మికులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సిపిఎం సీనియర్ నాయకులు నూకల జగదీశ్ చంద్ర, సత్యనారాయణలరావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరే పల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్, వన్, టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, బవాండ్ల పాండు, హమాలి వర్కర్స్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, జిల్లా నాయకులు శశిధర్రెడ్డి, వినోద్ నాయక్, ఆయూబ్, రొండి శ్రీనివాస్, నాయకులు రమణారెడ్డి, కోటిరెడ్డి, పాదూరి గోవర్ధన, దేశిరంనాయక్, రాంరెడ్డి, పిల్లుట్ల సైదులు, కోడి రెక్క మల్లయ్య, పాపిరెడ్డి, రాంచంద్రు, కృష్ణయ్య, రామారావు, వేణు, శ్రీను పాల్గొన్నారు

# మే 4న మిర్యాలగూడలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆధ్వర్యంలో ప్రగతి సంబురాలు

## డిసిసి ప్రధాన కార్యదర్శి బాలు, టౌన్ కాంగ్రెస్ చీఫ్ నూకల

**మిర్యాలగూడ ఏప్రిల్ 27:-** (వార్త మిర్రర్) కాంగ్రెస్ పార్టీ 16 నెలల ప్రగతి సంబురాలు మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గ స్థాయి సంబురాలు మే 4న స్థానిక ఎన్ఎస్పి క్యాంపు రాజీవ్ స్టేడియంలో నిర్వహిస్తున్నామని నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డిలు తెలిపారు. ఆదివారం స్థానిక చిలుకూరు బాలు ఇంట్లో జరిగిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలను అదేవిధంగా నిరుపేద ప్రజలు కడుపునిండా భోజనం చేయాలని ఉద్దేశంతో రేషన్ కార్డులకు సన్నబియ్యాన్ని ఎన్నికల హామీ లో సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల హామీ ఇవ్వనప్పటికీ ప్రతి ఒక్కరు కడుపునిండా భోజనం చేయాలని సదుద్దేశంతో దొడ్డు బియ్యం దొడ్డి దారిన పోతున్నాయని సన్నబియ్యం ఇస్తే ప్రతి ఒక్క లబ్ధిదారుడు వాటిని వినియోగించుకుంటాడని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని అదేవిధంగా రూ.2లక్షలు లోపు రైతులకు రుణమాఫీని ఏకతాటిన మాఫీ చేసిందని రైతులకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్, గృహలక్ష్మి పథకం ద్వారా 200 యూనిట్లు లబ్ధిదారులకు కరెంటు బిల్లు మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ




ప్రభుత్వాన్ని అర్హుడైన ప్రతి ఒక్క నిరుపేదకు ఇల్లు ఇవ్వాలని ఆకాంక్షతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉందని అదే విధంగా రాజీవ్ వికాస్ యోజన ద్వారా యువకులకు ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలని కాంగ్రెస్ పార్టీ దీక్ష కంకణం పూనిందన్నారు. కార్యక్రమాలన్నీ ప్రజలకు తెలపాలనే ఉద్దేశంతో మే 4న సింగర్ మంగ్లీతో సౌండ్స్ ఆఫ్ మంగ్లీ లైవ్ ఇన్ కాన్సెప్ట్ సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు పాటల రూపంలో ప్రతి ఒక్కరికి తెలియజేయాలనే ఉద్దేశంతో సాంస్కృతిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరు సపరివార సమేతంగా విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మే 4 సాయంత్రం ఐదు గంటలకు మంగ్లీతో స్థానిక ఎన్ఎస్పి క్యాంపూ రాజీవ్ స్టేడియంలో నిర్వహించే సౌండ్స్ ఆఫ్ మంగ్లీ లైవ్ ఇన్ కాన్సెప్ట్ కరపత్రాన్ని విడుదల చేశారు. సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాదిల శ్రీనివాస్ మాజీ ఎంపిటిసి బెజ్జం సాయి మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్రెడ్డి, కొమ్ము శ్రీనివాస్, ఆలగడప గిరిధర్, పాతూరు ప్రసాద్, యాదగిరి రవినాయక్ రమేష్ నాయక్ మూవీస్ జానీ, జావీద్, చల్లా వెంకన్న వార్డు ఇన్చార్జులు షేక్ అబ్దుల్లా, సోమగాని శీను, బెజ్జం నాగరాజు, ఎం.ఎ.ఆరిఫ్, చక్రినాయక్, ఉబ్బపల్లి కాశయ్య, పగిళ్ల సంతోష్, విష్ణు, సోషల్ మీడియా కన్వీనర్ పాతూరు శరత్ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు షేక్ అజహరుద్దీన్ యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పర్వేజ్ ఖాన్, సతీష్, బలరామకృష్ణగౌడ్ పాల్గొన్నారు

# జమ్ము కాశ్మీర్లో టూరిస్టులపై దాడులు చేసిన ఉగ్రవాదులను బహిరంగ ఉరితీయాలి

## శ్రీ విశ్వమిత్ర ఎన్క్లేవ్ లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించిన కాలనీ వాసులు

**ఎల్బీనగర్, 27 ఏప్రిల్:** హయత్ నగర్ మండలం తొర్రూరు గ్రామ పరిధిలోని శ్రీ విశ్వామిత్ర ఎన్క్లేవ్ ఫేజ్ 3 కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అమాయకులపై ఉగ్ర దాడికి పాల్పడిన ఉగ్రవాదులను నడి రోడ్డుపై ఉరితీయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కొవ్వొత్తుల ర్యాలీలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు వడ్డేపల్లి రాకేష్, మైలారం యుగేందర్, శ్రీనివాస్, సూర్య బాబు, రామాచారి, ప్రసాద్ వివేక్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఈ



దాడులు దేశ శాంతి భద్రతలను భంగపరిచే హేయమైన చర్యలని, అమాయక పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు చేసిన ఈ చర్యలు ఉపేక్షించేది లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని, దోషులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గాయపడిన వారికి తక్షణ సహాయం అందించాలని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.





## మాజీ కార్పొరేటర్ సాయిబాబా అద్వర్యంలో వరంగల్ సభకు తరలించిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు..

**శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :** ఆదివారం రోజున వరంగల్ లో జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు జెండా బిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించి అనంతరం భారీ జన సమ్మోహనం తో డప్పుల చెప్పుళ్లతో, బాణసంచ కాల్చుకుంటూ తన కార్యకర్తలు, ముఖ్య నాయకులు, మహిళా నాయకురాళ్ల తో కలిసి సభకు ఏర్పాటు చేసిన బస్సు లలో సభకు బయలుదేరిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా బిఆర్ఎస్ పార్టీ 25 యేండ్లు పూర్తి చేసుకున్న శుభ సందర్బంగా రాష్ట్ర ప్రజలందరికి శుభాకాంక్షలు తెలియజేసారు. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసిఆర్ కోసం ప్రజలంతా ఎదురు చూస్తున్నారని, పాలనా అనుభవం , అవగాహన లేని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పై ప్రజలలో తీవ్ర వ్యతిరేకత ఉందని, అతి త్వరలో మళ్ళీ రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో గచ్చిబౌలి డివిజన్ మరియు కొండాపూర్ డివిజన్ నాయకులు, మహిళా నాయకురాలు, తెలంగాణ ఉద్యమ కారులు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




## డాక్టర్ విజయ్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 27:**జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట గ్రామంలో శ్రీ వెంకటేశ్వర ఆర్థోఅండ్ జనరల్ హాస్పిటల్ (ముంబాయి హాస్పిటల్) జగిత్యాల ఆధ్వర్యంలో డాక్టర్ టి.విజయ రెడ్డి ఎముకల వైద్యులు గ్రామపంచాయతీ వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించి సుమారు 100 మంది రోగులను పరీక్షించి ఆరోగ్య సూచనలు సలహాలు, ఉచిత మందులు అందచేశారు. ఎముకలు దృడంగా ఉండడానికి ప్రజలు ఉదయం పుట సూర్యరశ్మి తగిలేటట్లు చూసుకోవాలి , తినే ఆహారంలో బర్రె పాల పదార్థాలు, ఆకు కూరలు ఉండేటట్లు చూసుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజామాజీ సర్పంచ్ జన స్వరూపగోపి, మాజి సర్పంచ్ లు తంగేళ్ల రమేష్, సిరిపురపు భారతి సత్తయ్య, గ్రామ వైద్యులు ఎలిగేటి గంగాధర్, భోగ నరేష్, ఆడెపు మధు, అశోక్, ఎర్రన్న, గంగారాం, భూమయ్య, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.



## రైల్వే అండర్ పాస్ ఏర్పాటు చేసి రైతుల ఇబ్బందులు తీర్చాలి

### మాజీ ఎమ్మెల్యే సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రంగారెడ్డి

మిర్యాలగూడ ఏప్రిల్ 27:- (వార్త మిర్రర్): మిర్యాలగూడ మండలం ఐలాపురం గ్రామం వద్ద మోరి నెంబర్ 197, స్థంభం నెంబర్ 110వద్ద అండర్ పాస్ ఏర్పాటు చేసి గిరిజన రైతులను ఆదుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. ఆదివారం గిరిజన రైతులతో కలిసి అండర్ పాస్ ఏర్పాటు చేయడానికి రైతులు కోరుకుంటున్న 197 మిని బ్రిడ్జి తూము వద్ద పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐలాపురం గ్రామానికి చెందిన రైతులు రైల్వే ట్రాక్ అవతల పొలాలు ఉండటం వలన ఇంతకాలం అనేక ఇబ్బందులు పడి రాకపోకలు కొనసాగడం జరిగిందన్నారు. ఇప్పుడు డబల్ ట్రాక్ ఏర్పాటు చేస్తుండడంతో ఇబ్బందులు పెరిగే అవకాశం ఉందని, వాటిని దాటాలంటే 5 కిలోమీటర్ల దాటి పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, గిరిజన రైతుల సంక్షేమార్గం ఆ ప్రాంతంలో అండర్పాస్ లేదా ఎల్సి గేట్ ఏర్పాటుచేసి రైతులను ఆదుకోవాలని వారు రైల్వే బోర్డును కోరారు. వాటి వలన రైతులు పండించే పంటకు రవాణా సౌకర్యం కలిగి అప్రమత్తంగా పంటలను సమయానికి మార్కెట్ కి తరలించే అవకాశం ఉంటుందని వారు ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి ఎం.రవినాయక్ మండల కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, శాఖ కార్యదర్శి కృష్ణ, రూప్లా, వెంకటేశ్వర్లు, నాగు, కుమారి, హనుమా, శ్రీను, రైతులు పాల్గొన్నారు.